వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 06 జూన్ 2023


## కడపలో గ్యాస్ లీకై అగ్నిప్రమాదం - మహిళ దుర్మరణం



**కడప క్రైం, జూన్ 5, ప్రభాతవార్త:**

కడప నగరంలోని వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో హౌసింగ్ బోర్డు కాలనీలో రెండో అంతస్థులో నివాసం ఉంటున్న గంగులమ్మ (48) సోమవారం ఉదయం 9 గంటల సమయంలో ఇంట్లో ఉండగా గ్యాస్ లీకై మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మంటల్లో మహిళ ఆహుతైంది. స్థానికుల సమాచారంతో కడప అగ్నిమాపక కేంద్ర అధికారి, జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి బసివిరెడ్డి ఆదేశాల మేరకు అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు. మంటలను ఆర్పివేశారు. మరో వైపు అప్పటికే తీవ్ర గాయాలతో ఉన్న గంగులమ్మను అంబులెన్స్‌లో రిమ్స్‌కు తరలించారు. రిమ్స్‌కు తీసుకొని వెళ్లే సరికే ఆమె మృతి చెందిందని వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. ఆ సమయంలో ఆమె కుమారుడు పవన్‌కుమార్‌రెడ్డి బయటకు వెళ్లారు. సంఘటన గురించి తెలియగానే రిమ్స్‌కు తన తల్లితో పాటు వెళ్లారు. గంగులమ్మ మృతిపై ఆమె కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు కడప వన్‌టౌన్ ఎస్సై రంగస్వామి తెలిపారు. ఈ సంఘటనపై సమగ్రంగా విచారిస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## విద్యాకానుకల స్టాక్‌పాయింట్‌ను పరిశీలించిన ఆర్జెడి వెంకటకృష్ణా రెడ్డి



**ఒంటిమిట్ట, జూన్5, ప్రబాతవార్త:**

జగనన్న విద్యాకానుక స్టాక్‌పాయింట్‌ను ఆర్జెడీ వెంకటకృష్ణరెడ్డి పరిశీలించారు. సోమవారం ఒంటిమిట్టలోని ఉన్నత పాఠశాలలో ఉన్న స్టాక్ పాయింట్‌ను ఆయన పరిశీలించారు. సమరూప దుస్తులను పరిశీలించి క్వాలిటీ గురించి మండల విద్యాశాదికారి వెంకటసుబ్బయ్యను ఆడిగి తెలుసుకున్నారు. మండలానికి ఎన్ని పుస్తకాలు వచ్చాయా,ఇంకనూ ఏఏ పుస్తకాలు ఆసలు రాలేదో ఆడిగి తెలుసు కున్నారు. మండలానికి చేరిన జగనన్న విద్యాకానుకలను ఎప్పటికప్పుడు పాఠశాలలకు సరఫరా చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో సిఆర్పిలు, ఉపాద్యాయులు పాల్గోన్నారు.

# అధికారంలోకి రాగానే జిల్లాను అన్ని రకాల అభివృద్ధి చేస్తాం

## వైకాపా ప్రభుత్వం అన్నింటా వైఫల్యం

### యువగళం పాదయాత్రలో నారా లోకేష్





**కడప, జూన్ 5 ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే కడప జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని యువగళం పాదయాత్రలో భాగంగా సోమవారం చెన్నూరులో ఏర్పాటు చేసిన బహిరంగలో ఆయన మాట్లాడారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి 10 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపిలను గెలిపించి అధికారం కట్టబడితే అందులోను ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి సొంత జిల్లా అయినప్పటి ఎక్కడ కూడా అభివృద్ధి జరగలేదన్నారు. అలాగే సర్వరాయి సాగర్ ప్రాజెక్టు పనులు ఏమాత్రం ముందుకు సాగలేదన్నారు. కమలాపురం నియోజకవర్గంలో 20వేల ఉచిత విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయని వాటికి మీటర్లు బిగించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. అలాగే ఇటీవల పాపాఘ్ని నదిపై ఉన్న వంతెన కూలిపోయి రెండు సంవత్సరాలు కావస్తున్నా చర్యలు నామమాత్రంగా ఉన్నాయన్నారు. కమలాపురం నియోయకవర్గ ఎమ్మెల్యే పి.రవీంద్రారెడ్డి గెలిపించిన ప్రజలకు ఏమాత్రం అభివృద్ధి పనులు చేయడంలేదన్నారు. అధికారం వచ్చినప్పటి నుండి భూకబ్జాలు, ఆక్రమణలు ఎక్కువయ్యాయని తెలిపారు. సుమారు 12 వందల ఎకరాలను ఆక్రమించుకున్నారని ఇటీవల చింతకొమ్మ దిన్నె మండలంలో సర్వే నెం.39/40 లో సుమారు 300 కోట్లు విలువ చేసే 18 ఎకరాలను భూమిని కాజేశారని తెలిపారు. అందేకే ఈయనకు భూ బకాసురుడు అనే పేరును సార్థకత చేసుకున్నారన్నారు. ఎక్కడ చూసిన అక్రమంగా ఇసుక, గ్రావెల్, మట్టిని తవ్వేస్తున్నారన్నారు. యువగళం పాదయాత్రలో కోడిగుడ్లు విసురుతున్నారని క్లైమోర్ మైన్స్‌కే బయపడని కుటుంబమని కోడిగుడ్లు ఒకలేక్క అన్నారు. సహనాన్ని పరిక్షించవద్దన్నారు. అనంతరం కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కమలాపురానికి సుమారు 600 కోట్లు నిధులు ఇచ్చామని సకాలంలో వినియోగంచుకోలేకపోయామని కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయని అవి నత్తనడకన ఉన్నాయన్నారు. ప్రస్తుత శాసన సభ్యుడు కమలాపురం నియోజవర్గంలో ఓ ఒక్క అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. గత 4 సంవత్సరాలలో అభివృద్ధి అనే పథం అంధకారంలోకి పోయిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే కమలాపురం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేస్తామన్నారు. అలాగే 18 నుండి 50 సంవత్సరాల గల మహిళలకు ఏటా 18వేలు, దీపం పథకం కింద ఉచితంగా మూడు సిలిండర్లు, మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం అధికారంలోకి వచ్చిన 5 సంవత్సరాలలో ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగ సంస్థల్లో ఉద్యోగాల కల్పిస్తామన్నారు. నిరుద్యోగులకు రూ. 3వేల భృతి కల్పింస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సంపద సృష్టికర్త అన్నారు. విజన్ 2020 అని గతంలో అంటే ఆనాడు హేళన చేశారు. దాని ఫలితం హైదరాబాదు మహానగరంగా రూపు దిద్దుకుందని తెలిపారు. అలాగే చంద్రన్న భీమా, అన్నా క్యాంటిన్లు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు ఆర్థిక వెనుకబడి ఉన్న బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసుల రెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి.టెక్. రవి. పుత్తా లక్ష్మిరెడ్డి, పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి, ఎస్.గోవర్ధన్ రెడ్డి, కల్లూరి విజయభాస్కర్ రెడ్డి, గుమ్మళ్ల మల్లికార్జున రెడ్డి, ఇందిరెడ్డి శివారెడ్డి, పాలగిరి సుదర్శన్ రెడ్డి, కార్యకర్తలు, భారీ ఎత్తున ప్రజలు పాల్గోన్నారు









## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచి పచ్చదనాన్ని పెంపొందించాలి

### ఎమ్మెల్యే, కలెక్టర్, జెసిలు





**రాయచోటి, జూన్ 5, ప్రభాతవార్త :**

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషలు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం, లైఫ్ (పర్యావరణ హిత జీవన శైలి) కార్యక్రమాలలో భాగంగా సామాజిక అటవీ శాఖ ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ లో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషలు,జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహమ్మద్ లు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వాయు ,జల, దరిత్రి కాలుష్యం వల్ల భూగోళమంత కాలుష్యపు కోరల్లో చిక్కుకుందన్నారు. అడవులు రోజు రోజుకూ తరిగిపోతున్నాయన్నారు. తరిగిపోయే సహజ వనరులు,ఇంధనం యొక్క స్థానాలలో సౌరశక్తి,వాయు శక్తులు ను ఉపయోగించాలన్నారు. తద్వారా భవిష్యత్తు తరాలకు మంచి సమాజాన్ని, మంచి వాతావరణాన్ని అందించిన వాళ్ళము అవుతామన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లు ను పెంచి , పచ్చదనాన్ని పెంపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. 2023 థీమ్ ప్లాస్టిక్ కాలుష్య నివారణకు కృషి చేయాలన్నారు. కలెక్టర్ గిరీష మాట్లాడుతూ అతిథులు బస చేసేందుకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో అధునాతన టెక్నాలజీతో నూతన స్టేట్ గెస్ట్ హౌస్ నిర్మించడం గర్వకారణమన్నారు. విశాలమైన గెస్ట్ హౌస్ ఆవరణతో పాటు చుట్టుపక్కల కూడా పచ్చదనాన్ని పెంపొందించడంలో భాగంగా విరివిగా మొక్కలు నాటాలని సోషల్ ఫారెస్ట్ డిఎఫ్ఓకు సూచించారు. మొక్కలు నాటడంతోనే సరి కాదని వాటిని బతికించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇందుకు నీటి వసతి ఏర్పాటు కొరకు బోరు మరియు సంపు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే కలెక్టరేట్ మొదట్లో ఉన్న మహాత్మా గాంధీజీ విగ్రహం వద్ద కూడా పచ్చదనం మరియు మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సోషల్ ఫారెస్ట్ డిఎఫ్ఓ ను కలెక్టరు ఆదేశించారు. జిల్లా కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రత్యేక చర్యలు ీకుంటున్నామన్నారు. జిల్లా కేంద్రాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దుతున్నామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, సామాజిక అటవీ శాఖ డిఎఫ్ఓ నాగమనేశ్వరి, మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్, తహశీల్దార్ ఎస్.ప్రేమంత్ కుమార్,ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ రఘుశంకర్, కౌన్సిలర్లు సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, నాయకులు సుగవాసి శ్యామ్, జానం రవీంద్ర యాదవ్, ఇర్షాద్ ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, సోషల్ ఫారెస్ట్రీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎండీసీలో ఏసీల కుంభకోణం

### - రిపేర్ల పేరుతో ఏసీని తీసుకెళ్తే తిరిగి రావు

### - చెడిపోయిన ఏసీలలో చేతివాటం ప్రదర్శిస్తున్న ఓ మెకానిక్

### - జేబులు నింపుకుంటున్న వైనం..

**ఓబులవారిపల్లె, జూన్ 5, ప్రభాతవార్త:**

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ఏపీఎండీసీ ప్రాజెక్టులు దాదాపు అన్ని శాఖల ఉద్యోగుల కార్యాలయాలలో ప్రభుత్వం ఆయా రూములలో ఏసీలను బిగించారు. ఈ నేపథ్యంలో ఒక ఏసీ మెకానిక్ ఏసీ ఎంబీసీ అధికారులు నెలసరి వేతనం లిస్టు ఏసీ పాడైపోయినప్పుడు మెయింటెనెన్స్ చేయాలనే ఉద్దేశంతో ఆ ఉద్యోగం తాత్కాలికంగా ఏసీలు మెకానిక్ పేరుతో విధులు చేపడుతూ ఏసీలను ఫిట్ చేయించేవారు. అయితే ఈ మెకానిక్ పాడైపోయిన ఏసీలను తీసుకెళ్తే ఆ స్థానంలో కొత్త ఏసీలు బిగించాల్సిందేనని రిపేరుకొచ్చిన ఏసీని తీసుకెళ్లి ఆ తరువాత ఆ ఏసీని తిరిగి తీసుకురావడం లేదు. అందులో కొంత మందికి రిపేరు చేయించి ఆ ఏసీలు వేరే వారికి బిగించి ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ తన జేబు నింపుకుంటున్నారని గుస గుసలు వినబడుతున్నాయి. సంస్థలో ఏదో ఒక శాఖలో అవినీతి జరుగుతూనే ఉండడంతో ఈ మెకానిక్ కూడా తనదైన శైలిలో ఈ ఏసీల కుంభకోణానికి తెర లేపాడని విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా ఆ ఏసీ మెకానిక్‌పై చర్యలు తీసుకొని పాడైపోయిన ఏసీలు రికవరీ చేయించి ఇకపైన సంస్థలో అవినీతికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అంతేకాకుండా గతంలో ఉన్నటు వంటి ఉన్నత స్థాయి అధికారి మరొక అధికారి ఏసీలు రిపేరు చేయించుకొని వారి పబ్బం గడుపుకుంటున్నారు. పాడైపోయిన ఏసీలు రిపేరుకు పంపి తిరిగి తీసుకువచ్చేందుకు ఏ అధికారి పట్టించుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఇలాంటి అవకతవకలకు తావు లేకుండా అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

## మోకాళ్లపై కూర్చుని అర్జీదారులు సమస్యను సావధానంగా ఆలకించిన జాయింట్ కలెక్టర్



**రాయచోటి, జూన్ 05ప్రభాతవార్త:**

రాయచోటి కలెక్టరేట్‌లో సోమవారం జగనన్నకు చెబుదాం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వీరబల్లి మండలం వంగిమలకు చెందిన వికలాంగురాలు ఎస్. జరీనాబేగం పాకుతూ కార్యక్రమంలో అర్జీ సమర్పించడానికి రావడం జరిగింది. దీనిని గమనించిన జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహమ్మద్ ఖాన్ అర్జీదారురాలు వద్దకే వచ్చి నేలపై మోకాళ్ల మీద కూర్చుని సావధానంగా ఆమె సమస్యను ఆలకించారు. చిన్నప్పుడు పోలియో వల్ల తన రెండు కాళ్లు చచ్చుబడిపోయాయని, నడవలేని పరిస్థితిలో ఉన్నానని మూడు చక్రాల వాహనం మంజూరు చేయాలని వేడుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అర్హతలను పరిశీలించి ఆమెకు వెంటనే మూడు చక్రాల వాహనం మంజూరు చేయాలని జిల్లా వికలాంగ సంక్షేమ శాఖ అధికారికి జాయింట్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## స్పందన ఫిర్యాదులను సకాలంలో న్యాయం చేయాలి

### ఎస్పీ గంగాధర్ రావు




**రాయచోటి టౌన్, జూన్ 05ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమంను జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్‌రావు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు వారి సమస్యలను స్వయంగా జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులను సకాలంలో స్పందించి చట్ట ప్రకారం పరిష్కారం చూపాలని ఆయా అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత సమయంలోగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ స్పందన కార్యక్రమంలో 47 పిటిషన్లు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ



**కడప, జూన్ 5 ప్రభాతవార్త :**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, కడప ఆధ్వర్యంలో యునైటెడ్ నేషన్ 2023 సంవత్సరం ప్రకటించిన థీమ్ సొల్యూషన్ టు ప్లాస్టిక్ సొల్యూషన్ మీద బీట్ ప్లాస్టిక్‌సొల్యూషన్ అనే స్లోగన్ తో ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు, ఈ సందర్భంగా కడప మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుండి ఎపిఎస్‌ఆర్టీసి బస్టాండ్ వరకు గ్రీన్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మున్సిపల్ కమీషనర్ జి. సూర్యసాయి ప్రవీణ్, జిల్లా అటవీ అధికారి పి.వి. సందీప్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ భరద్వాజ్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు పాక సురేష్ కుమార్, ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ ఇంజనీరు జావీద్ భాష, డిప్యూటి మేయర్ నిత్యానందరెడ్డి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది, విద్యార్థులు, పర్యావరణ వేత్తలు, పరిశ్రమలవారు, పర్యావరణ అవగాహన కళాకారుల తదితరులు పాల్గోన్నారు. గ్రీన్ ర్యాలీ అనంతరం స్థానిక హరిత హోటల్ నందు పర్యావరణ అవగాహన సదస్సు నిర్వహించి పర్యావరణపై అనేక సూచనలు చేశారు.

## ఏపి టూరిజం శిథిలావస్థలో ఉన్న భవనాల పనులు చేపడుతాం

### - ఏపి టూరిజం శాఖ డైరెక్టర్ పోకల రామకృష్ణా రెడ్డి



**బ్రహ్మంగారి మఠం, జూన్ 05 ప్రభాతవార్త :**

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ టూరిజం శిథిలావస్థలో ఉన్న విశ్రాంతి భవనాలు, పార్కుల మరమ్మత్తు పనులు చేపట్టేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిశీలన చేపట్టడం జరిగిందని ఏపి టూరిజం డైరెక్టర్ పోకల రామకృష్ణా రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ప్రముఖ పుణ్య క్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాములవారి పవిత్రమైన బ్రహ్మంగారి మఠంలో ఏపీ టూరిజం శిథిలావస్థలో ఉన్న భవనాలను తిరిగి ప్రారంభోత్సవానికి నోచుకునే విధంగా ఏపీ టూరిజం శాఖ యండి, ఛైర్మెన్ బోర్డు మీడియంలో చర్చించడం జరిగిందని, వారు కూడా స్పందించి ఎక్కడైతే శిథిలావస్థలో ఉన్న భవనాలను, పార్కుల పరిశీలన చేయాలని ఆదేశాలు ఇచ్చారని, తిరిగి నోచుకునే విధంగా చూస్తామని వారు తెలిపారు. అందులో భాగంగానే బ్రహ్మంగారి మఠంలో ఏపి హరిత టూరిజం అతిథి గెస్ట్‌హౌస్, బ్రహ్మసాగర్ వద్ద ఉన్న పార్కు సాగర్‌లో బోటు షికారును ప్రారంభించిన విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డికి ఏపి టూరిజం శాఖ మంత్రులు ఆర్.కె.రోజా, ఎండి, ఛైర్మెన్ బోర్డు మీటింగ్ ద్వారా చర్చించడం జరిగిందని వారు తెలిపారు. ఈ జిల్లా వాసిగా పుణ్య క్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం భూత, భవిష్యత్తు, వర్తమాన కాలాలను జరగబోయేవి ముందుగానే భక్తులకు తెలియజేసిన కాలజ్ఞాని, ఆయన మఠం టూరిజం పనులు ప్రారంభించే విధంగా చూస్తామని, రాబోయే రోజులలో పనులు మా టూరిజం శాఖకు, దేవాదాయ శాఖ కూడా సహాయ సహకారాలు అందించాలనే లక్ష్యంతోనే ముందుకు పోతామన్నారు. త్వరలోనే పనులు చేపడుతామని ఆయన తెలిపారు. అనంతరం బ్రహ్మంగారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ లాంఛనాలతో సాదరంగా స్వాగతం పలికి బ్రహ్మంగారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఆయనను పూలమాలతో సత్కరించారు. తదనంతరం బ్రహ్మంసాగర్ రిజర్వాయర్ పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో బి.యస్.నారాయణ రెడ్డి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, సంఘ సేవకులు కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

**అర్జీలను పరిష్కరిస్తాం** - కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్‌చంద్

వార్త IVవ పేజీలో

**పేదల అభివద్దే జగనన్న ధ్యేయం**

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

IIIలో

## జేఎన్‌టీయూలో ఘనంగా పర్యావరణ పరిరక్షణ దినోత్సవం



కలికిరి, జూన్ 5, ప్రభాతవార్త:

కలికిరి జేఎన్‌టీయూ కళాశాలలో సోమవారం ప్రిన్సిపల్ ఎస్.వి.సత్యనారాయణ పర్యవేక్షణలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.కె.అపర్ణ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జేఎన్‌టీయూ వైస్‌చాన్సలర్ రంగజనార్దన్ ముఖ్య అతిథిగా హాజరై కళాశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.కె.అపర్ణ మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణం పరిరక్షించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ ఎస్.వి.సత్యనారాయణ పర్యావరణం జీవన శైలి గురించి వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి డివిజన్ అటవీశాఖ ఎఫ్‌ఆర్వో మదనమోహన్‌రెడ్డి, జేఎన్‌టీయూ కళాశాల వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బావిలో పడి వ్యక్తి మృతి

కలికిరి, జూన్ 5, ప్రభాతవార్త:

కలికిరి-పీలేరు రోడ్డు మార్గంలోని టమోటా మార్కెట్ ఎదురుగా ఉన్న ఓ బావిలో అమర్‌నాథ్‌రెడ్డి కాలనీకి చెందిన రామకృష్ణ(34) అనే వ్యక్తి బావిలో పడి మృతి చెందాడు. మృతునికి భార్య గంగాదేవి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సమాచారం స్థానికులు పోలీసులకు తెలపడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కలికిరి ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పేదల అభివద్దే జగనన్న ధ్యేయం

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



పీలేరు, జూన్ 5 ప్రభాతవార్తః

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని గూడరేవుపల్లె సచివాలయం పరిధిలోని ఎస్సీ కాలనీ వేపులబైలు సచివాలయం పరిధిలోని మిట్టపల్లె, కువరపల్లె నందు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి వైకాపా నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, కలిసి గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి వారికి సంక్షేమ పథకాలు అందుతాన్నాయా లేదా అని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదలకు కొండంత అండగా ఉన్నారని అన్నారు. సీఎంగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పేద ప్రజల అభివద్ధి ధ్యేయంగా కషిచేస్తున్నారన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన వినతులను తక్షణం పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సచివాలయ సిబ్బందికి అధికారులకు సూచించారు. ప్రజలకు కల్పించాల్సిన మౌళిక వసతులకు సంబంధించి చేపడుతున్న అభివద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న అన్ని విధాలు అదుకుంటుందని తెలిపారు. ప్రజలకు అన్ని రకాలుగా మేలు చేస్తున్న జగనన్నను మరోసారి ఆశీర్వదించి సీఎంను చేసుకుందామని ప్రజలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చలపతి, సచివాలయాల సిబ్బంది , వలంటీర్లు , వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదిత్య కళాశాలలో పర్యావరణ దినోత్సవ వేడుకలు

మదనపల్లె, జూన్ 5 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని వలసపల్లె వద్ద ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు జరిగాయ. కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, బోర్డుఫర్ కమ్యూనిటి డెవలప్‌మెంటు సెల్ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి కళాశాల ఆవరణంలో ప్లాస్టిక్ చెత్తను సేకరించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, పర్యావరణాన్ని కాపాడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై.అరుణ్‌కుమార్‌రెడ్డి, హెచ్‌ఓడిలు పాల్గొన్నారు.

## విత్తనపు వేరుశెనగ కాయలను సద్వినియోగం చేసుకోవాలి

కురబలకోట, జూన్ 5 ప్రభాతవార్త :



ప్రభుత్వం రాయితీపై సరఫరా చేసే విత్తనపు వేరుశెనగ కాయలను రైతులు సద్వినియోగం పరుచుకోవాలని ఎంపిపి దస్తగిరిసాబ్ అన్నారు. సోమవారం మండలంలోని కురబలకోట ఆర్‌బికేలో ప్రభుత్వం మంజూరు చేసిన విత్తనపు వేరుశెనగ కాయల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆయనను సబ్సిడీ ధరపై అందిస్తోందని తెలిపారు. మండలానికి 2వేల క్వింటాల్ళు విత్తనపు వేరుశెనగ కాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని ఏఓ సుధా తెలిపారు. అన్ని ఆర్‌బికే కేంద్రాల్లో పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఏఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, జడ్పిటిసి బైసాని జ్యోతి, ఆర్‌బికే చైర్మెన్‌శివశంకర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అగ్రికల్చర్ అసిస్టెంట్ స్వాతి, రైతులు పాల్గొన్నారు.

## లో ఓల్టేజీతో ఇక్కట్లు

### – 8వ వార్డు ఇన్‌ఛార్జ్ ఖాజావల్లి

బద్వేలు రూరల్, జూన్ 05 ప్రభాతవార్త :

గత వారం రోజులకు పైగా 8వ వార్డు దూదేకుల వీధిలో లో ఓల్టేజీ సమస్యతో చాలా వరకు ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని సోమవారం స్థానిక సచివాలయం నందు ఉన్నతాధికారులకు విద్యుత్ లో ఓల్టేజీపై ఇక్కట్లు పడుతున్న ప్రజల ఇబ్బందులను క్షుణ్ణంగా తెలియజేసి వారికి మెమొరాండం అందించడం జరిగిందని 8వ వార్డు ఇన్‌ఛార్జ్ ఖాజావల్లి తెలిపారు. వెంటనే స్పందించిన సచివాలయ సిబ్బంది విద్యుత్ అధికారులకు తెలియజేసి ఆ ఏరియాకు సంబంధించి విద్యుత్ సమస్య ఏర్పడకుండా మెరుగైన విద్యుత్‌ను అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ ఖాజావల్లి, బీసి నాయకులు బోలా నారాయణ మాట్లాడుతూ చిన్న పిల్లలకు, వృద్ధులకు అనారోగ్యంతో ఉన్నవారికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, విద్యుత్ లేక వేసవి కాలం కావడంతో ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారని, త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

కురబలకోట, జూన్ 5 ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పిలుపునిచ్చారు. సోమవారం పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని ఎన్‌ఎస్‌ఎస్, సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు నిర్వహించారు. దీనిని పురష్కరించుకొని బాహుదానదిలో చెత్తను, చెదారాన్ని తొలగించారు. ఆ పరిసరాలను బ్లీచింగ్ పౌడర్ పెనాయిల్‌ను చల్లారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారి రాజేష్,విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే నవాజ్‌బాషా



రామసముద్రం, జూన్ 5 ప్రభాతవార్త :

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. సోమవారం రామసముద్రం మండలంలోని మూగవాడి పంచాయితీలోని రైతులకు ఎమ్మెల్యే వేరుశెనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఖరీఫ్‌సీజన్‌లో వేరుశెనగ సాగు చేసేందుకు ప్రభుత్వం సబ్సిడీతో ముందస్తుగా వేరుశెనగ విత్తనాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్న ప్రతి రైతుకు వేరుశెనగ విత్తనాలు అందజేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా సబ్సిడీతో కూడిన వ్యవసాయ పనిముట్లు కూడా ఆర్‌బికే కేంద్రాల ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వ గిట్టుబాటుధర కల్పించడం జరుగుతుందన్నారు. రైతులు వ్యవసాయ శాఖకు సంబంధించి ఆర్‌బికే కంద్రాల్లో సంప్రదించి అధిక దిగుబడిని ఇచ్చే పంటల సాగు కోసం అధికారుల సూచనలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి, ఏఓ మోహన్‌కుమార్, సర్పంచ్ మినికి సుబ్బారెడ్డి, ఎస్‌ఐచంద్రశేఖర్, వ్యవసాయకమిటీ అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి, మండల కన్వీనర్ భాస్కర్‌గౌడ్, కొండూరు క్రిష్ణారెడ్డి, సర్పంచ్ రత్నమ్మ, రైతులు పాల్గొన్నారు.

## వీరాంజనేయస్వామి ఆలయంలో పౌర్ణమి వేడుకలు

రామసముద్రం, జూన్ 5 ప్రభాతవార్త :



రామసముద్రం మండలంలోని గుంతలపేటలో వెలసియున్న శ్రీవీరాంజనేయస్వామి ఆలయంలో పౌర్ణమి వేడుకలు జరిగాయి. స్వామికి ఉదయం ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, విశేషాలంకరణలు భక్తులు ధర్మనభ్యాగం కల్పించారు. ఈపూజలు కండెక్టర్ రమణప్ప ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులు ఈ పూజలు నిర్వహించారు. ఇందులోభాగంగానే అన్నదానం, కీచకుని వద నాటకాన్ని రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు నారాయణ, మునిరనాజ, సుబ్రమణ్యం, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బి.కొత్తకోటలో వేరుశనగ విత్తన కాయల పంపిణీ కోలాహలం

బి.కొత్తకోట, జూన్ 5, ప్రభాతవార్త:



బి.కొత్తకోట మండలం వేరుశనగ విత్తన కాయల పంపిణీతో స్థానిక రైతుల ఏరువాక పౌర్ణమి ఆరంభానికి శ్రీకారం చుట్టారు. సోమవారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు కొత్తకోటలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో రైతులకు ఖరీఫ్ వేరుశనగ విత్తన కాయల పంపిణీ ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, ఇతర ప్రజా ప్రతినిధులు చేపట్టినట్లు ఇన్‌ఛార్జి వ్యవసాయాధికారిని కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలానికి మొత్తం 2,976 క్వింటాళ్ల వేరుశనగ విత్తన కాయలు మంజూరైనట్లు చెప్పారు. ప్రస్తుతం అందుబాటులో 1,698.9 క్వింటాళ్ల వేరుశనగ విత్తన కాయలు రెండు రోజుల్లో అందుబాటులోకి వస్తాయన్నారు. వేరుశనగ విత్తన కాయలు ఆయా సచివాలయ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలకు తరలించామని రైతులు విత్తన కాయలు అక్కడికక్కడే తీసుకోవాలన్నారు. అదే విధంగా సోమవారం గట్టు రైతు భరోసా కేంద్రంలో విత్తన కాయలను బి.కొత్తకోట మాజీ సింగల్ విండో ఛైర్మన్ సురేష్‌రెడ్డి మరియు ఆర్‌బీకే ఛైర్మన్ దామోధర్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ప్రభుత్వం వ్యవసాయం రైతులకు అందుబాటులో ఉండి ఓ పండగ జరిగేలా రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తన కాయలు, పలు రకాల విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, వ్యవసాయ పనిముట్లు రైతులకు అందుబాటులో ఉంచిన ఘనత జగన్ ప్రభుత్వానిదే అన్నారు. సకాలంలో వర్షాలు కురుస్తుండడంతో ప్రభుత్వం ముందస్తుగా సత్వరం విత్తన కాయలు పంపిణీ చేయడం హర్షనీయమని ఈ ఏడాది రైతులు ముందస్తుగానే ఏరువాక నిర్వహించుకోవడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బి.కొత్తకోట ఆర్బీకే సిబ్బంది జ్యోతి రాజేంద్ర, నయాజ్, గట్టు మాజీ సర్పంచ్ ఉమా లక్ష్మీనారాయణ, నాయన బావి సర్పంచ్ జయరాంరెడ్డి, గట్టు ఆర్‌బీకే ఏఈ సమీరా, నాయన బావి గ్రామ కమిటీ అధ్యక్షుడు జీవీ రమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ భయ్యారెడ్డి, మాజీ వార్డు సభ్యులు అక్కగారి శాంతమ్మ, అలుకూరి చంద్ర, మురళీ, ఆనంద్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, లైటర్ అంజి, సయ్యద్ బాషా, బాబు, గుండ్లపల్లి శంకర, ఉమాశంకర్‌రెడ్డి, డి.భయ్యారెడ్డి, శంకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం

బద్వేలు అర్బన్, జూన్ 05 ప్రభాతవార్త :

సమాజంలో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం తమ వంతు కృషి చేయాలని మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, కడప జిల్లా ఐఎఫ్‌ఎస్ సందీప్ రెడ్డి, బద్వేలు ఎఫ్‌ఆర్‌ఓ మధుబాబు, సీమాంక్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా।। రాంప్రసాద్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత, పుడమిపై నిలవాలంటే మొక్కలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటాయన్నారు. కావున మొక్కలే సమస్త జీవరాశికి మూలం అని, మొక్కలు ఉంటే జీవరాశులన్నీ జీవనం సాగిస్తాయని, కాలుష్యం లేకుండా మంచి ఆరోగ్యంతో జీవించే అవకాశం ఉంటుందని, వర్షాలు సకాలంలో వస్తాయని, జలం వల్ల మనిషికి మనుగడ ఉంటుందని, భూతాపం తగ్గి చల్లని వాతావరణం ఏర్పడుతుందని, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి నీటిని పొదుపుగా వాడడం, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పరిశుభ్రత పాటించడం, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వాతావరణం పరిశుభ్రంగా ఉంటుందని, పరిశుభ్రంగా ఉన్నపుడే ఆరోగ్యంగా ఉంటామని తెలియజేశారు. పర్యావరణానికి మూలాధారం మొక్కలే అని, అవి పుష్కలంగా ఉన్నపుడే భూతాపం తగ్గించవచ్చని, జీవవరణాన్ని సమతుల్యం చేయవచ్చని, భావి తరాలకు మంచి వాతావరణాన్ని అందించే విధంగా మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవడం ద్వారా పచ్చదనం నిండుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, అటవీ అధికారులు, డిప్యూటీ రేంజర్ వెంకట శేషయ్య, సెక్షన్ ఆఫీసర్ ఖాజావల్లి, ఫారెస్ట్ బీట్ అధికారులు శ్యామసుందర్, ప్రభుకుమార్, విజయలక్ష్మీ, రెడ్డెమ్మ, సుదర్శనము, సువర్ణ, పుష్పరాజు, రాజేష్ రెడ్డి, అసిస్టెంట్ బీట్ అధికారులు అక్బర్, షరీఫ్, సుంకయ్య, షాజహాన్, లక్ష్మీ నరసమ్మ, మున్నాఫ్, శాంతి ప్రసన్న, ప్రొటెక్షన్ వాచర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే నవాజ్‌బాషా



మదనపల్లె, జూన్ 5 ప్రభాతవార్త :

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. సోమవారం రూరల్ మండలంలోని పోతబోలు ఆర్‌బికే కేంద్రంలో రైతులకు ఎమ్మెల్యే వేరుశెనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఖరీఫ్‌సీజన్‌లో వేరుశెనగ సాగు చేసేందుకు ప్రభుత్వం సబ్సిడీతో ముందస్తుగా వేరుశెనగ విత్తనాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్న ప్రతి రైతుకు వేరుశెనగ విత్తనాలు అందజేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా సబ్సిడీతో కూడిన వ్యవసాయ పనిముట్లు కూడా ఆర్‌బికే కేంద్రాల ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన పంటలకు ప్రభుత్వ గిట్టుబాటుధర కల్పించడం జరుగుతుందన్నారు. రైతులు వ్యవసాయ శాఖకు సంబంధించి ఆర్‌బికే కంద్రాల్లో సంప్రదించి అధిక దిగుబడిని ఇచ్చే పంటల సాగు కోసం అధికారుల సూచనలు పాటించాలని కోరారు.కార్యక్రమంలో ఎంపిపి వెలుగు రెడ్డమ్మ చంద్రా, సింగల్‌విండో ఛైర్మెన్ క్రిష్ణారెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, ఏడి శివశంకర్, సర్పంచ్ ఈశ్వరయ్య, ఆర్‌బికె ఛైర్మెన్ కత్తిరాజు, రైతులు పాల్గొన్నారు.

## బికెపల్లి వైఎస్‌ఆర్ కాలనీలో కనీస వసతులు కల్పించండి

### సబ్‌కలెక్టరేట్ వద్ద జనసేన పార్టీ నాయకులు నిరసనలు

మదనపల్లె, జూన్ 5 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని బికెపల్లి గ్రామంలో ఉన్న వైఎస్‌ఆర్ కాలనీలో కనీస వసతులు కల్పించాలని సోమవారం జనసేన పార్టీ నాయకులు సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మైఫోర్స్ మహేష్ మాట్లాడతూ బికెపల్లి కాలనీలో రోడ్లు, మురుగునీటి కాలువలు, వీధిదీపాలు, తాగునీటి కొళాయిలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నిరుపేదలు నివసించే ఈ ప్రాంతంలో కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న స్పందనా కార్యక్రమంలో ఆర్డీఓ ఎంఎస్ మురళికి వైఎస్‌ఆర్ కాలనీ వసతులపై వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ కార్యాలయంలో స్పందనా కార్యక్రమంలో కూడా కమీషనర్ ప్రమీలకు జనసేన పార్టీ నాయకులు ఆ కాలనీ ప్రాంత వాసులతో కలసి వినతిపత్రం అందజేశారు. వెంటనే కాలనీలో వసతులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## స్పందనలో ఆధారాలతో కూడిన అర్జీలు ఇవ్వండి

### ఆర్డీఓ ఎంఎస్.మురళి

మదనపల్లె, జూన్ 5 ప్రభాతవార్త :



ప్రజాసమస్యలకు సంబంధించి ప్రజలు ఆధారాలతో కూడిన అర్జీలు విన్నవించాలని ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన స్పందనా కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్యలపై ఆర్డీఓకు విన్నవించారు. ముఖ్యంగా భూ సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించి అర్జీలు విన్నవించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ ప్రజలు స్పందనాలో విన్నవించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమస్యను బట్టి ఆయాశాఖల అధికారుల ద్వారా పరిష్కరిస్తామన్నారు. ప్రజలు కూడా సమస్యలు విన్నవించేటప్పుడు అర్జీకి ఆధార్‌కార్డు జిరాక్స్‌తో పాటు తగిన ఆధారాలు విన్నవించాలన్నారు. ప్రతి సోమవారం జరిగే స్పందనా కార్యక్రమానికి డివిజన్‌స్థాయి అధికారులు తప్పకుండా హాజరు కావాలన్నారు.

## భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటి చెబుదాం

వాల్మీకిపురం, జూన్ 5 ప్రభాతవార్తః



మతాలు వేరైనా కులాలు వేరైనా మనమంతా మనుషులం, మనందరిది మానవ కులం ని చాటి చెప్పే విధంగా భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటి చెబుదామని స్థానిక గ్రంథాలయ అధికారి రమాపతి అన్నారు. స్థానిక గ్రంథాలయంలో గత కొంతకాలంగా నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా సోమవారం గ్రంథాలయం ఆవరణలో విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించి భిన్నత్వం చాటి చెప్పేలా విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్తులను ఎంపిక చేసి బహుమతులను పంపినీ చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయరాలు యామిని, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రందాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



కురబలకోట, జూన్ 5 ప్రభాతవార్త:

గ్రందాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటే మరింత జ్ఞానం పెంపుందించుకోవచ్చునని గ్రందాలయఅధికారి చంద్రశేఖర్‌నాయక్ అన్నారు.వేసవి శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు స్పోకన్ ఇంగ్లీష్, యోగాపై శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## దేవాలయం పునర్‌నిర్మాణం



దువ్వూరు, జూన్ 5, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మూడిండ్లపల్లె గ్రామంలోని పాత ఊరిలో వెలసిన శ్రీసీతారామ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాన్ని భక్తులు పునర్‌నిర్మాణ పనులు చేపట్టారు. సుమారు 200 సంవత్సరాల క్రితం పోకల వెంకటరామయ్య అనే భక్తుడు ఈ దేవాలయం నిర్మించాడని ఇది శిథిలావస్థకు చేరడంతో పునర్‌నిర్మాణ పనులు చేపట్టారు. సోమవారం వేద పండితులతో కళశ స్థాపన, హోమం, నవగ్రహారాధన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

వాల్మీకిపురం, జూన్ 5 ప్రభాతవార్తః



పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని స్థానిక జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు ప్రభుచరణ్ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని స్థానిక ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులకు ప్రజలకు అవగాహన కల్పించి, పర్యావరణ పరిరక్షణ గురించి కరపత్రాలను పంచిపెట్టి ప్రజల బాధ్యతను తెలియజేశారు. ఈసందర్భంగా ప్రభుచరణ్ మాట్లాడుతూ రేపటి తరాలకు ఆరోగ్యకరమైన ప్రకతిని అందించాలంటే మనంత బాధ్యతగా మొక్కలు నాటడం, వాటిని రక్షించడం, వర్షపు నీటిని నిలువ చేసుకోవడం, నీటి వధాను అరికట్టడం తదతర అంశాలను పరిగణలోకి తీసుకుని ఆచరిస్తే ప్రకతిని మనం కాపాడుకోవచ్చని సూచించారు. నేటి వేగవంతమైన జీవితంలో వాహన వేగం పెంచుతూ ఇంధన కొరతని, వాతావరణ కాలుష్యానికి కారణం అవుతున్నాయని కార్బన్‌మోనాక్సైడ్, కార్బన్‌డయాక్సైడ్ లాంటి విషపూరిత వాయువులు వాతావరణంలో పరిమితికి మించి పెరగడం వలన క్రమంగా భూమండలం వేడెక్కుతుందన్నారు. అడవులు, జలవనరులు, క్రమేపి తగ్గిపోతున్నాయన్నారు. ఈవిషయాలను దష్టిలోఉంచు కుని ఇంధనం వాడకం తగ్గించడం, మొక్కలు నాటడం, నీటిని సంరక్షించడం తదితర అంశాలను బాధ్యతగా మనం తీసుకున్నప్పుడు మంచి లక్ష్యాలను, భవిష్య త్తు తరాలకుమంచి వాతావరణం అందించవచ్చునని సూచించారు. ఈ కార్య క్రమంలో సంస్థ సభ్యులు, ప్రజలు ప్రయాణికులు పాల్గొన్నారు.

## కెఓఆర్ఎమ్ ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం

కడప, జూన్ 5 ప్రభాతవార్తః




అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని స్థానిక కందుల ఓబుల్ రెడ్డి మెమోరియల్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యం లో నిర్వహించారు. కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు కలిసి నిర్వహించారు. వందకు పైగా మొక్కలను కళాశాల ప్రాంగణం లోని వివిధ డిపార్ట్మెంట్ పరిసరాలలో నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ గిరిధర్ మరియు ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ తులసి కృష్ణ విద్యార్థులకు ఒక్కొక్క మొక్క ను దత్తత ఇచ్చి వాటి సంరక్షణ తీసుకోవాలని తెలిపారు. అలాగే పర్యావరణ సమతుల్యం పై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రిన్సిపాల్ విద్యార్థులకు వివరించారు. ప్లాస్టిక్ రహిత పర్యావరణం కొరకు అందరూ పాటించాలని, ఇప్పుడు నాటిన ప్రతి మొక్క ఒక వృక్షం అయ్యేందుకు అందరూ కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కళాశాల విభాగాల అధిపతులు పాల్గొన్నారు

## పర్యావరణం పరిరక్షణే మనందరి బాధ్యత

పీలేరు, జూన్ 5 ప్రభాతవార్తః




ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా పీలేరు రేంజ్ అటవీ క్షేత్రాధికారి రామ్లానాయక్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వీఎస్ఎన్ సిద్దార్థ పాఠశాల విద్యార్థులతో అటవీసిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు సుమారు 200 మందితో ఊరేగింపుగా పాఠశాల ఆవరణం నుంచి పురవీధులలో ర్యాలీ నిర్వహించి వివేకానంద సర్కిల్ వద్ద మానవహారంగా ఏర్పడి జీవనశైలి ప్రతిజ్ఞ చేసి పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, పచ్చదనం మనందరిబాధ్యత, చెట్లను పెంచడం వలన కాలుష్యాన్ని నివారించవచ్చు అనే ప్లకార్డులతో నినాదాలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవి, ఉపాధ్యాయులు , అటవీశాఖ సిబ్బంది వేణు, మునుస్వామినాయక్, రెడ్డిఆసియాబి, చంద్రకళ, సియా సుల్తానా, వెంకటేశ్వర్లు, జగదీష్ పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్న వెంకేటేశ్వరస్వామి ఆలయంలో యాగశాల ఆరాధన

బద్వేలు రూరల్, జూన్ 05 ప్రభాతవార్త :

మండల పరిధిలోని అనంతరాజాపురం (లక్ష్మీపాలెం)లో వెలసి వున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సంప్రోక్షణ, మహా అభిషేకం కార్యక్రమాలలో భాగంగా సోమవారం ఉదయం సుప్రభాత సేవ, వేద పారాయణము, ప్రభంధ పారాయణము, యాగశాల ఆరాధన, మూర్తి హోమం, ప్రధాన హోమం, సేవా కాలం, శాతుమెరై మహా మంగళ హారతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.సాయంత్రం స్తోత్ర పారాయణము, యాగశాల ఆరాధన, కలశ ఆరాధన, మూర్తి హోమము, సేవాకాలం, మహామంగళ హారతి కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి కార్యక్రమాలను తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించడం జరిగింది.

## డ్రోన్ ద్వారా భూ రీసర్వేకు శ్రీకారం

### – తహసీల్దార్ భీమేశ్వరరావు

తంబళ్లపల్లె, జూన్ 5, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో డ్రోన్ ద్వారా భూముల రీ సర్వేకు శ్రీకారం చుట్టినట్లు మండల తహసీల్దార్ భీమేశ్వరరావు విలేకరులకు తెలిపారు. సోమవారం సాయంత్రం స్థానిక జడ్పీ హైస్కూల్ మైదానంలో సర్వే ఆఫ్ ఇండియా నిపుణుల ఆధ్వర్యంలో డ్రోన్ ద్వారా రీ సర్వే కార్యక్రమానికి తహసీల్దార్ పూజలు ఎనిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే కార్యక్రమం మండలంలో వేగంగా జరుగుతున్నట్లు చెప్పారు. అన్నమయ్య జిల్లాలోనే తంబళ్లపల్లె మండలంలో ఇప్పటికే నాలుగు పంచాయతీలో మండల సర్వేయర్ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో సచివాలయ సర్వేయర్ల సహకారంతో పూర్తి చేసినట్లు చెప్పారు. మండలంలోని మిగతా పంచాయతీలలో భూ సర్వే వేగవంతం చేయడానికి డ్రోన్ సహకారంతో భూ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ భూ రీ సర్వే పూర్తయితే మండలంలో రైతులకు సంబంధించి భూముల సమస్యలు పూర్తిగా సమసిపోతాయని ఇందుకు మండలంలోని రైతులు రెవెన్యూ అధికారులకు సహకారం అందించాలన్నారు. సర్వే ఆఫ్ ఇండియా నిపుణులు, సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీ సరోజమ్మ, సర్వేయర్ సుబ్రమణ్యం, ఆర్ఐ రవి, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సు టిడిపితోనే సాధ్యం

### – గాజుల ఖాదర్‌బాషా



రాయచోటి, జూన్ 05ప్రభాతవార్త:

రైతుల శ్రేయస్సు టిడిపితోనే సాధ్యమని రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా అన్నారు. సోమవారం టిడిపి పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో అన్నదాతలు తీవ్ర సంక్షోభవంలో కూరుకుపోయారని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు, యంత్ర పరికరాలు పంపిణీలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఖాదర్ వలీ, ఐటిడిపి సోషల్ మీడియా రాయచోటి కన్వీనర్ సర్దార్ అలీ, తెలుగు యువత రాజంపేట పార్లమెంటరీ కార్యదర్శి జావేద్, రైతు విభాగం అధ్యక్షుడు పార్థసారధి, హరి, అమర్నాథ్‌రెడ్డి, రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి కొట్టే చలపతి, గన్‌మెన్‌రాజు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర విజయవంతం చేయాలి

రామాపురం, జూన్ 05ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు కడప పట్టణానికి మంగళవారం పాదయాత్ర వస్తున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలంతా హాజరు కావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యులు, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు ఆర్. శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ తెలుగుదేశం ఇన్‌ఛార్జ్ రమేష్‌కుమార్‌రెడ్డి పిలుపుమేరకు హాజరుకావాలని రామాపురం మండలం క్లస్టర్ ఇన్‌ఛార్జ్ రామకృష్ణ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా రామాపురంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మా ్యనిఫెస్టో విడుదల చేయడంలో కార్యకర్తల్లో నూతన ఉత్తేజంతో ఉన్నారన్నారు. 2024 సార ్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని కార్యకర్తలంతా ఇప్పటి నుంచే సమయాత్తం కావాలన్నారు. కార్యకర్తలంతా లోకేష్‌బాబు పాదయాత్రకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌ఛార్జ్ రాంబస్ రెడ్డి, సీతారాంరెడ్డి, నర్సిరెడ్డి, బసిరెడ్డిలు పాల్గొన్నారు.

## లోకేష్‌తో కలిసి నడిచిన రాముడు

రాయచోటి, జూన్ 05ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారం కమలాపురం నియోజకవర్గం చెన్నూరు మండలంలో సాగుతుండగా రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, నారా లోకేష్‌బాబును కలిసి సుంఘీభావంగా పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా వారికి అండగా ఉండాలని రాంప్రసాద్‌రెడ్డికి లోకేష్‌బాబు సూచించారు. అలాగే వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు తీసుకెళ్లి చైతన్యవంతం చేసి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో గెలిపించాలని నారా లోకేష్‌బాబు సూచించినట్లు తెలిసింది. రాంప్రసాద్‌రెడ్డి వెంట ఆయన ముఖ్య అనుచరులు పాదయాత్రలో పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

వేంపల్లె, జూన్ 5, ప్రభాతవార్త :



ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యోగాంజనేయులు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఓబుళరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ రక్షణకు విద్యార్థుల్లో అవగాహన పెరగడం చాలా అవసరం అన్నారు. అలాగే వాటి పరిరక్షణ కోసం మనందరం పాటుపడాలని కోరారు. మన చుట్టూ ఉన్న వారికి ప్లాస్టిక్ వినియోగం ద్వారా కలిగే దుష్ఫలితాలపై అవగాహన కల్పించి, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మొక్కలు నాటడం, సోలార్ ఎనర్జీని ఉపయోగిద్దాం, పేపర్ వాడకాన్ని, నీటి వృథాని తగ్గిద్దాం, అనే అంశాలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, అధ్యాపకులు డాక్టర్ సతీష్, షఫివుద్దీన్, వినోద్, జిలాన్, పీడీ తేజేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

-ఎస్‌బివిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ వెంకట సుబ్బారెడ్డి

బద్వేలు, జూన్ 05 ప్రభాతవార్త :



మనిషి లేకపోయినా చెట్టు, నీరు, గాలి, భూమి ఉండగలవని, ప్రకృతికి ఏమీ కాదని, కానీ ప్రకృతి లేకుంటే మానవ మనుగడ ప్రశ్నార్థకమని ఎస్‌బివిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ వెంకట సుబ్బారెడ్డి అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎస్‌బివిఆర్ కళాశాల జాతీయ సేవా పథకం 1,2,3 యూనిట్ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపాల్ డా॥ వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ మానవాళి మనుగడకు పర్యావరణ పరిరక్షణ చాలా ముఖ్యం అని, ప్రకృతిలో లభించే జల, వాయువు, భూమి కాలుష్యం కాకుండా జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, పారిశ్రామిక ప్రగతి మాటున పర్యావరణం కలుషి తం అవుతుందన్నారు. ఎవరికి తోచిన రీతిలో వారు ప్రకృతిని సంరక్షించాలని, అది ప్రకృతి కోసం కాదని, మనందరి కోసం అని, భావితరాల కోసం, మనిషి మనుగడ కోసం అన్నారు.సమావేశంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు డా॥ దొరస్వామి నాయక్, ఈశ్వరయ్య, మహేష్, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతో శాంతి భద్రతలను పరిరక్షిస్తాం

పులివెందుల రూరల్, జూన్ 5, ప్రభాతవార్త :



ప్రజల సహకారంతో పులివెందుల పట్టణంలో శాంతి భద్రతలను పరిరక్షిస్తామని, పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తానని ఎస్సై సత్యనారాయణ పేర్కొన్నారు. పులివెందుల అర్బన్ నూతన ఎస్సైగా సోమవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడైనా అసాంఘిక కా ర్యక్రమాలకు జరుగుతూంటే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

## సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

గాలివీడు, జూన్ 5 ప్రభాతవార్త

మండలంలోని వెలిగల్లులో గ్రామ సచివాలయం, వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నూతన భవన నిర్మాణాల ప్రారంభ కార్యక్రమాలలో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి గ్రామ సచివాలయాలు రాష్ట్రాభివృద్ధికి ప్రమాణికాలుగా నిలిచాయమన్నారు. ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ,వాలంటీర్ వ్యవస్థ ప్రజల ముంగిటకే పారదర్శకంగా సేవలు అందిస్తోందన్నారు.దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ ఆర్ రైతు సంక్షేమానికి కృషి చేసి రైతు పక్షపాతిగా ప్రజల గుండెల్లో నిలిచారన్నారు.వారి తనయుడు సీఎం జగన్ అదే బాటలో నడుస్తూ రైతుల సంక్షేమానికి అనునిత్యం కృషి చేస్తున్నారన్నారు. అంతేగాక ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలతో పాటు గ్రామంలోనే వైద్యసేవలు అందుబాటులో ఉండేలా ప్రతి 2500 జనాభాకు వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.ఈ క్లినిక్ లో12 రకాల వైద్యసేవలు అందించడంతో పాటు 14 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు.ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇంటివద్దకే నాణ్యమైన వైద్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ నాగ భూషణ్ రెడ్డి,మండల మైనారిటీ నాయకులు ఖాదర్ మోహిద్దీన్(ఎస్.కె)మైనార్టీ నాయకులు బాబా బక్రుద్దీన్, ఎంపీటీసీ ,షాన్ వాజ్,సర్పంచ్ నఫీస్, వైసీపీ మండల యూత్ లీడర్ వెంకట రమణా రెడ్డి, సచివాలయ కన్వీనర్ లు రమణా రెడ్డి,మనోహర్ రెడ్డి ,విశ్వనాధ రెడ్డి,ఖలీల్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు




పులివెందుల రూరల్, జూన్ 5, ప్రభాతవార్త :

పులివెందులలోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆహారవిజ్ఞాన, శాస్త్ర సాంకేతిక కళాశాలలో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీఎన్ డాక్టర్ ఎంఎస్ బేగ్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి పేరిట జరుగుతున్న మానవ కార్యకలాపాలు పర్యావరణాన్ని దెబ్బతీస్తున్నాయన్నారు. మనిషి జీవితం అన్నింటిలోనూ ప్లాస్టిక్ వినియోగం తప్పనిసరిగా మారిందన్నారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలు తెలుసుకోవాలన్నదే ఈ ఏడాది తమ నినాదం అన్నారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కళాశాల సిబ్బంది ఏడుకొండలు, జయమ్మ, నజ్మా, నివేదిత, రాజేష్ పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్‌మెన్ సహకారంతో 500 మందికి మజ్జిగ వితరణ

బద్వేలు అర్బన్, జూన్ 05 ప్రభాతవార్త :



రోజు రోజుకూ పెరుగుతున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చుట కొరకు సబ్ స్టేషన్ విద్యుత్ శాఖ లైన్‌మెన్ రాగల శ్రీనివాసులు మానవత్వాన్ని చాటుకొని సోమవారం మైదుకూరు రోడ్‌లోని చలివేంద్రం వద్ద సుమారు 500 మందికి మజ్జిగ వితరణ కార్యక్రమం వారి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన నిమ్మకాయల శివా రెడ్డి, గంగిరెడ్డి, వార్డన్ ప్రసాద్ లు మాట్లాడుతూ వేసవిలో ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చుట కొరకు లైన్‌మెన్ రాగల శ్రీనివాసులు మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టడం సంతోషకరం అన్నారు. మరి కొందరు దాతలు ముందుకొచ్చి వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చుట కొరకు మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టాలన్నారు. అనంతరం మజ్జిగ వితరణకు సహకరించిన విద్యుత్ లైన్‌మెన్ రాగల శ్రీనివాసులను అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కనమర్లపూటి నాగేంద్ర మరియు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించాలి

దువ్వూరు, జూన్ 5, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పందన కార్యక్రమంలో వచ్చే వివిధ సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని మండల పరిషత్ అధికారి ఓబులేసు నందన్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎడమడక గ్రామ సచివాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తేవాలన్నారు. జగనన్న లేఅవుట్లలో ఇళ్ల స్థలాలు ఇచ్చిన లబ్ధిదారులు వెంటనే ఇళ్లు నిర్మించుకోవాలన్నారు. మౌలిక వసతులు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమాకుమారి, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నూతన భవనాలను ప్రారంభించిన ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే, జడ్పీటీసీ

పెండ్లిమర్రి, జూన్ 5, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండలం మాచునూరు గ్రామంలో రూ.80 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం విలేజ్ హెల్త్ సెంటర్ భవనాలను ఆర్టీసీ ఛైర్మన్ దుగ్గాయపల్లి మల్లికార్జున రెడ్డి, ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డిలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు, ప్రజల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌ఛైర్మన్ బాలయ్య యాదవ్, చింతకొమ్మదిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజుల రెడ్డి, మండల కన్వీనర్ మాచునూరు చంద్రారెడ్డి, అలాగే గడప గడప కార్యక్రమంలో పాల్గొన్నారు. తహసీల్దార్ ఉదయ్‌బాస్కర్‌రాజు, ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో పొత్తూరు అశోక్‌చౌదరి

సంబేపల్లె, జూన్ 5, ప్రభాతవార్త:



తెదేపా యువ నాయకులు, మాజీ మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో సంబేపల్లె మాజీ మండల తెలుగు యువత అధ్యక్షుడు పొత్తూరి అశోక్ చౌదరి పాల్గొన్నారు. కడప జిల్లాలోని మైదుకూరు నియోజకవర్గం ఖాజీపేటలో 116వ రోజు పాదయాత్ర సందర్భంగా సోమవారం నారా లోకేష్‌తో కలిసి పాదయాత్రలో నడిచారు. దాదాపు పది కి.మీ పాదయా త్రలో నడిచినిట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ యువగళం పాదయాత్రకు విశేష స్పందన లభిస్తోందన్నారు. లక్షలాది మంది తెలుగు సైనికులు స్వచ్ఛందంగా యువగళం పాదయాత్రలో పాల్గొన్నారన్నారు. తెదేపాకు పూర్వ వైభవం వచ్చే ఎన్నికల్లో రావడం ఖాయమన్నారు. పాదయాత్ర ద్వారా తెదేపాకు పూర్వ వైభవం తీసుకొస్తామని తెలిపారు. తెదేపా ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను చూసి అన్ని వర్గాల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారన్నా రు. అధికార పార్టీకి కడప జిల్లా నుంచి పది సీట్లు ఇచ్చిన జిల్లా వాసులకు ఒరిగిందేమీ లేదన్నారు. అదే 10 సీట్లు 2024 ఎన్నికల్లో టీడీపీకి ఇస్తే మన నాయకులు అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.

## ప్లాస్టిక్‌తో మానవాళికి ముప్పు



దువ్వూరు, జూన్ 5, ప్రభాతవార్త:

ప్రజలు ప్లాస్టిక్ వాడడం వల్ల మానవాళికి విపరీతమైన అనర్థాలు వస్తాయని దువ్వూరు ప్రాథమిక వైద్యాధికారులు డా.షమీరా, సురేష్‌బాబులు అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల కాలుష్యం పెరుగుతుందని దాన్ని నియంత్రించాలన్నారు. విషవాయువులు, శ్వాసకోశ వ్యాధులు వస్తాయన్నారు. అలాగే దువ్వూరు గ్రామ సచివాలయం-2లో అతిసార వ్యాధి నివారణ పక్షోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. 5వ తేదీ నుంచి 17 వరకు అదికార నివారణోత్సవాలు నిర్వమిస్తున్నామని 0 నుంచి 5 సంవత్సరాల పిల్లలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా.షమీరా, సురేష్‌బాబు, వికసిత, రోహిణి, సీహెచ్‌వో విజయకుమారి, శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో యువత ప్రతిభను కనబరచాలి

కొల్లం, పంజం

రైల్వేకోడూరు, జూన్ 5 ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంత యువత క్రీడల్లో ప్రావీణ్యత సాధించాలని వైసిపి సీనియర్ నాయకులు, పుల్లంపేట రథసారధి కొల్లం గంగిరెడ్డి, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డిలు అన్నారు. సోమవారం రాఘవరాజపురం పంచాయతి పరిధిలోని గంగరాజుపురంలో క్రికెట్ క్రీడలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వైసిపి సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, పంజం సుకుమార్‌రెడ్డిలు, సిఐ ఎస్.విశ్వనాథ్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడల్లో ఖ్యాతిని సంపాధించి వారు ఉన్న ప్రాంతానికి, జిల్లాకు, రాష్ట్రానికి చక్కటి పేరు ప్రఖ్యాతులను సంపాదించాలని వారు అన్నారు. పంజం సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ యువత క్రీడల ద్వారా చక్కటి ప్రతిభను, దేహదారుఢ్యాన్ని పెంపొదించుకోవచ్చునని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి యువ క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహక బహుమతులను, సాంకేతికతను ఏర్పాటు చేస్తున్నదని, వాటి ద్వారా మెరుగైన జీవితాన్ని అలవరుచుకోవాలని క్రీడాకారులకు సూచించారు. సిఐ విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడల ద్వారా చక్కటి దేహదారు ధ్యంతో పాటు అంతరాష్ట్ర ఖ్యాతులను సంపాదించుకోవచ్చునని, ఉద్యోగుల కోటా ద్వారా ఉద్యోగాలను కూడా సంపాదించుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర ్పంచ్ డాక్టర్ లక్ష్మీ, వైసిపి సీనియర్ నాయకులు ఆర్‌వి రమణ, ఎంపిటిసి మల్లితో

## పర్యావరణాన్ని కాపాడుకుందాం

రైల్వేకోడూరు , జూన్ 5 ప్రభాతవార్త



ప్లాస్టిక్ వినియోగం వల్ల వాతావరణ సమస్యలతో పాటు ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తుతాయని గ్లోబల్ సర్వేట్రస్ట చైర్మన్ పార్థసారధి అన్నారు. సోమవారం పర్యావరణాన్ని పురస్కరించుకొని స్కిల్‌హబ్ టైలరింగ్ సెంటర్లలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టైలరింగ్ నేర్చుకుంటున్న మహిళల ద్వారా ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్యంగా ప్రతిఒక్క మహిళ సమాజంలో ఉన్న పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని 10 మొక్కలు దాకా నాటాలని, ఇదే స్ఫూర్తితో ప్రతిఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. భవిష్యత్తులో భావితరాలకు మొక్కలు ఎంతో ఉపయోగపడతాయని, ఈ విషయాన్ని బాధ్యతగా మహిళలు గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పూర్ణిమ, సుకన్యతో పాటు టైలరింగ్ నేర్చుకుంటున్న మహిళలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

రాజంపేట డిఎఫ్ఓ వివేక్

రాజంపేట అర్బన్, జూన్ 5 ప్రభాతవార్త




పర్యావరణ పరిరక్షణ బాధ్యత సమాజంలో ప్రతిఒక్కరిపై ఉందని రాజంపేట డిఎఫ్ఓ వివేక్ పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా స్థానిక అటవీశాఖ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ కోసం పాటు పడుతామంటూ డివిజన్‌లోని అధికారులతో కలిసి డిఎఫ్ఓ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అటవీ ఉద్యోగులు పాతబస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ప్లేకార్డులు ప్రదర్శించారు. ఇందన పొదుపు, నీటి పరిరక్షణ, ఆరోగ్యకర జీవ నం, ప్లాస్టిక్ వ్యర్థాల నివారణ అంశాలతో ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో రాజంపేట రేంజ్ ఆఫీసర్ నారాయణ, అర్బన్ ఎస్ఐలు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, వెంకటే శ్వర్‌లు, బాలుపల్లె రేంజర్ ప్రభాకర్‌రెడ్డి, సానిపాయ రేంజర్ పీరయ్య, రఘునా ధ్‌రెడ్డి, చిట్వేలి రేంజర్ ధీరజ్, డివిజన్‌లోని డిఆర్‌ఓలు, ఎఫ్‌డిఓలు, ఎబిఓలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయండి : జగన్‌మెహన్‌రాజు

ఒంటిమిట్ట జూన్ 5 ప్రబాతవార్త:



నారాలోకేష్ తలపెట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని రాజంపేట టిడిపి నాయకుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలో కార్యకర్తలతో సమావేశం ఆయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారాలోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్రను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని తెలిపారు.కార్యకర్తలకు నాయకులకు పలు సూచనలు ఇచ్చారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ డైరక్టర్ కొమరా వెంకటనరసయ్య,సిద్దవటం మాజీ జెడ్‌పిటిసి చలమయ్యయాదవ్, మండల టిడిపి నాయకులు లక్ష్మనారాయణనాయుడు,గాలి సుబ్బయ్య, వినోద్‌రెడ్డి, హరినాద్‌రెడ్డి, శివారెడ్డి,పసుపులేటి వెంకటరమణ, లక్ష్మిరమణరాజు,షాహుషేన్, బొడిచర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాదాచారులకు అల్పాహారం, స్వీట్లు పంపిణీ

బద్వేలు అర్బన్, జూన్ 05

ప్రభాతవార్త :



పట్టణంలోని మైదుకూరు రోడ్డు చలివేంద్రం వద్ద సోమవారం పలువురు ప్రజలకు రుచికరమైన అల్పాహారం, స్వీట్లను ముచ్చర్ల సుధాకర్ రావు, సతీమణి సుజాత కుమారుడు ప్రవీణ్ కుమార్ చేతుల మీదు గా వితరణ చేశారు. ఈ సం దర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త దర్శి సుబ్రమణ్యం, తుమ్మలపెంట సురేష్‌బాబు, చాటకొండు వెంకట సుబ్బయ్య, కొప్పర్తి రాదయ్యతో పాటు పలువురు మాట్లాడుతూ ముచ్చర్ల సుధాకర్‌రావు గృహ ప్రవేశ కార్యక్రమం సందర్భంగా పలువురు ప్రజలకు, పాదాచారులకు రుచికరమైన అల్పాహారం, స్వీట్లు వితరణ చేయడం సంతోషకరం అన్నారు. కార్యక్రమంలో ముచ్చర్ల సత్యనారాయణ, వల్లంకొండు ధనలక్ష్మీ, జయప్రదాదేవి, చాటకొండు లక్ష్మీతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కడప కార్పొరేషన్, జూన్ 5, ప్రభాతవార్త:



మానవాళితో సహజీవనానికి మనుగడ కొనసాగించాలంటే పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా గ్రీన్ కోర్ కోఆర్డినేటర్ ఆర్.శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్, క్రాఫ్ట్, కథలు, డ్యాన్స్ తరగతులను వేసవి శిక్షణ శిబిరం నిర్వహించినట్లు గ్రంథాలయ డిప్యూటీ లైబ్రేరియన్ పవన్‌కుమార్ తెలిపారు. సోమవారం కడప జిల్లా కేంద్ర గ్రంతాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో 29వ రోజున విద్యార్థులకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని నేషనల్ గ్రీన్ కోర్, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వేసవి బాలల వినోదం, బాలలకు పర్యావరణ అవగాహన ఏర్పాటు చేశారు. ప్రకృతి తల్లిలా ప్రతి అంశంలో జీవజలాన్ని కాపాడుతోందన్నారు. మానవ కార్యకలాపాల వల్ల కలుషితం అధికమవుతోందని తద్వారా జీవమనుగడకు విఘాతం కలుగుతుందని వివరించారు. చెట్లు పెంచడం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని ఆపివేయడం సరైన ప్రకృతి అనుకూల జీవనశైలి మార్పులతోనే జీవ మనుగడ సాధ్యమవుతుందని జిల్లా గ్రీన్ కోర్ కోఆర్డినేటర్ ఆర్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు వెంకటేశ్వర్లు, నేషనల్ గ్రీన్ కోర్ క్లస్టర్ కోఆర్డినేటర్ సుజాతరాణి, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్జీలను పరిష్కరిస్తాం..

– కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్‌చంద్

కడప కార్పొరేషన్, జూన్ 5, ప్రభాతవార్త:



కడప నగర వాసుల నుంచి వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరిస్తామని కమిషనర్ జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్ తెలిపారు. కడప నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం యథావిధిగా స్పందన కార్యక్రమం నిర్వహించారు. కడప నగరవాసుల నుంచి వచ్చిన 49 అర్జీలను అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కడప వాసుల సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, మేనేజర్ హిదయతుల్లా, రెవెన్యూ ఆఫీసర్లు విజయభాస్కర్‌గౌడ్, కన్నయ్య, ఆర్‌ఐలు విశ్వనాథ్‌రెడ్డి, షరీఫ్, గఫార్ బాషా, కనకరాజు, డీసీపీ సంజీవ్‌కుమార్, ఏసీపీ నాగేంద్ర, టీపీవో రామారావు, టీపీఎస్ చంద్రమోహన్, టీపీఎస్ శిరీష, శికుమార్, సర్వేయర్ జోసఫ్, ఎస్ఈ రత్నంరాజు, ఇన్‌ఛార్జి ఈఈ కరీముల్లా ఖాన్, డీఈఈలు రాజేష్, అభిజిత్ హుసేన్, వేణుగోపాల్, ఏఈలు మణిగోపాల్‌రెడ్డి, దిల్షాద్, నిరుపమా, స్వరూప, అబ్దుల్ రవూఫ్, అంజనీకుమార్, విశ్వకిరీటి ఎంహెచ్ఓ ప్రశాంత్ వర్ధన్, మలేరియా ఆఫీసర్ భరత్‌కుమార్, ఏడీ అనిల్‌కుమార్, సూపరింటెండెంట్లు గుర్రప్ప, రవిబాబు, అసిస్టెంట్ సూపరింటెండెంటట్ విష్ణువర్ధన్‌రెడ్డి, మెప్మా సిటీ మేనేజర్ హరిప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

## రైలు కింద పడి మహిళ మృతి

రాజంపేట అర్బన్, జూన్ 5 ప్రభాతవార్త



రాజంపేట – రేణిగుంట రైల్వేమార్గంలో అప్పయ్యరాజుపేట రైల్వేగేటు సమీపంలో సోమవారం ఉదయం వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. ఆకుపచ్చ రంగు చీర ధరించి ఉందని, రవిక కూడా ఆకుపచ్చ రంగు అని ఆర్‌పిఎఫ్ ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపారు. సుమారు 75 సంవత్సరాల వయస్సు ఉందని, గొంతుకింద కుడివైపు నల్లని పుట్టుమచ్చ కూడా ఉందని తెలిపారు. దీనికి సంబంధించి ఆచూకి కోసం ఆర్‌పిఎఫ్ ఎస్ఐలు అనిల్‌కుమార్, కె.రవిలకు 9963126343, 9292403084 మొబైల్ నంబర్లలో సంప్రదించాలని ఆర్‌పిఎఫ్ రైల్వేపోలీసు వర్గాలు కోరాయి.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

జూనియర్ న్యాయమూర్తి కె.లత

నందలూరు, జూన్ 5 ప్రభాతవార్త



నందలూరు జూనియర్ ఫస్ట్‌క్లాస్ కోర్టు ఆవరణంలో మండల లీగల్ సర్వీసెస్ కమిటి ఛైర్మన్, న్యాయమూర్తి కె.లత ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణం సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని, పర్యావరణాన్ని మనమే రక్షించుకోవాలని, అందులో భాగంగా మొక్కలు నాటడం, ప్లాస్టిక్ నిరోధించడం చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలను వివరించారు. అడవులను సంరక్షించుకోవాలని, ఇంటిమిద్దెపైన, ఇంటిముందర మొక్కలు పెంచాలని, వర్షపు నీరు నిల్వ ఉంచుకోవాలని తెలియజేశారు. ఇంటి ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఇందులో డి.నరసింహులు, హెచ్.ఆనంద్‌కుమార్, ఎస్.అహ్మద్‌అలీ, షమివుల్లాఖాన్, జి.సుబ్బరామయ్య, పిఎన్ శ్రీనివాసులు, వి.వినయ్‌కుమార్, నూర్ మహ్మద్, కోర్టు కానిస్టేబుల్, పిఎల్‌విలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్వ ప్రాథమిక విద్యపై దృష్టి సారించండి

సిడిపిఒ రాజేశ్వరి

చిట్వేలి, జూన్ 5 ప్రభాతవార్త



పూర్వ ప్రాథమిక విద్యపై అంగన్వాడీలు దృష్టి సారించాలని సిడిపిఒ రాజేశ్వరి సూచించారు. ఈసిసి దినోత్సవం సందర్భంగా కుమ్మరవీధి, మేదరవీధి అంగన్వాడి కేంద్రాల్లో కార్యక్రమాన్ని నిర్వహించి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సిడిపిఒ రాజేశ్వరి మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల లోపు వయస్సు వ్యవధి గల పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకత, శారీరక, మానసిక భావోద్వేగ, భాష అభివృద్ధిలో తల్లి తర్వాత పూర్తి బాధ్యత అంగన్వాడీలదేనని ఆమె తెలిపారు. జూన్ మొదటి వారం నుంచి పాఠశాల సంసిద్ధత కార్యక్రమాలు నిర్వహించి ఎ క్కువ మంది పిల్లలు అంగన్వాడి కేంద్రాల్లో చేరేటట్లు చూడాలన్నారు. పూర్వ ప్రాథమిక విద్య బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తూ ఉందని ఫలితాన్ని సాధంచడంలో అంగన్వాడీలు పూర్తి బాధ్యత వహించాలని ఆమె అన్నారు. ఇంకా నక్కలపల్లిలో గ్రేడ్-1 సూపర్‌వైజర్ నిర్మల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బోధన, బోధనేతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

